www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 3 సెప్టెంబర్ 2024
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-మామిడికుదురు

పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని, వాటి పరిరక్షణ బాధ్యత తీసుకుని మొక్కల పెంపకం మహా యజ్ఞములా కొనసాగించాలని ఎంపిడిఒ కుసుమ వెంకటేశ్వర రావు అన్నారు మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా సోమవారం మొక్కలు నాటారు మొక్కల పెంపకం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా ఆరోగ్యవంతంగా జీవించవచ్చు అన్నారు కార్యక్రమంలో పరిపాలనాధికారి కరుపల్లి వెంకటేశ్వరరావు, ఇఒపిఆర్‌డి అడబాల శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎంపిడిఒ,ఉద్యోగులు

అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు

- జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్
- ప్రజాసమస్యల పరిష్కారవేదికలో 182 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమం ద్వారా అర్జీదారులను సంతృప్తి చెందేలా సమస్య లకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపేలా సత్వర చర్యలు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవన్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి, పీడీ ఐసిడిఎస్ ఝాన్సీ రాణి, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎ.మధుసూదన్ రావు తో కలిసి ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందిన అర్జీలను ప్రాధాన్యతగా ఎప్పటికప్పుడు బాధ్యతాయుతంగా నూరు శాతం పరిష్కరించాలన్నారు. జిల్లావ్యాప్తంగా మండల, డివిజన్ స్థాయిల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా చిత్తశుద్ధితో ప్రజా సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. వచ్చిన అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సమస్యపై అవగాహన కలిగించుకొని పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 182 అర్జీలు అందాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి భీమేశ్వర్, డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ శివ శంకర ప్రసాద్, డ్వామా పీడీ మధుసూధన్, డిఎంహెచ్‌ఒ దుర్గారావు దొర, డిఇఒ కమల కుమారి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

నిరుపయోగంగా అర్బన్ హెల్త్ సెంటర్

తక్షణం ప్రారంభించాలని ప్రభుత్వానికి సిపిఎం బృందం డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో మున్సిపల్ కాలనీ లో ఎన్నికల ముందు హడావిడి గా ప్రారంభించిన అర్బన్ హెల్త్ సెంటర్ నిరుపయోగంగా పడి ఉందని సిపిఎం జిల్లా కమిటీ బృందం పేర్కొంది. అమలాపురం అర్బన్ హెల్త్ సెంటర్ ని తక్షణం ప్రారంభించి ప్రజల కి అందుబాటులోకి తీసుకు వచ్చి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్ సోమవారం సిపిఎం బృందం పర్యటనలో భాగంగా అర్బన్ హెల్త్ సెంటర్ ను పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెంవెంకటేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు హడావిడిగా ప్రారంభించినటువంటి అర్బన్ హెల్త్ సెంటర్ ప్రజలకు ఉపయోగపడకుండా నిరుపయోగంగా ఉంటోందన్నారు. దీనిని ప్రారంభం చకుండా ఇలాగే ఉంచితే శిథిలావస్థకు చేరుతుం దన్నారు. ఇప్పటికే ఈ భవనానికి ఉన్నటువంటి


అర్బన్ హెల్త్ సెంటర్

అద్దాలను పగలగొట్టారని దీన్ని తక్షణమే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాత్కాలికంగా స్థానిక కచేరి చావిడిలో ఏర్పాటు చేసినటువంటి అర్బన్ హెల్త్ సెంటర్ సౌకర్యాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం సుమారు 16 బెడ్‌లు కేటాయించినా ఒక్క బెడ్ కూడా ఉపయోగించుకోలేనటువంటి పరిస్థితులు ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు ఆయుష్మాన్ నిధులతో నిర్మితమైనటువంటి ఈ ఆరోగ్య కేంద్రాన్ని తక్షణమే మిగిలినటువంటి ప్లంబింగ్ ఎలక్ట్రికల్ వైరింగ్ తదితర సౌకర్యాలు పూర్తి చేసి ప్రారంభించి ప్రజలకు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం బృందం డిమాండ్ చేసింది. దీని పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నటు వంటి అధికారి యంత్రాంగంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం ప్రజలందరికీ ప్రజా ఆరోగ్యాన్ని అందుబాటులో తీసుకురావడం కోసం తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, .అలాగే ఈ హెల్త్ సెంటర్ లో తాత్కాలిక వైద్యులు మాత్రమే ఉన్నారని పూర్తి స్థాయి వైద్యులను ఇక్కడ నియమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సిపిఎం జిల్లా నాయకులు పొలమూరి శ్రీనివాసరావు, కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.


అర్బన్ హెల్త్ సెంటర్ ను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రాబోయే సీజన్లో ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లపై సొసైటీ అసిస్టెంట్ రిజిస్టర్ మరియు సిఇఒలతో సోమవారం తహాశీల్దార్ టి.రాజేశ్వరరావు, ఎంపిడిఒ నాతి బుజ్జి, వ్యవసాయ అధికారి భార్గవ్ మహేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అక్కౌంట్స్ డిజిటలైజేషన్, రాబోయే సీజన్‌కి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ధాన్యం ఆరబోసేందుకు అవసరమైన టార్పాలిన్లు సమకూర్చుకోవడం తదితర అంశాలపై చర్చించారు. తహాశీల్దార్ టి.రాజేశ్వరారావు మాట్లాడుతూ కౌలుదారులకు పంట రుణాలు ఇవ్వాలని, మండలంలో సిసిఎల్‌సి కార్డులు కౌలు రైతులకు అందజేశామన్నారు. ఈ కార్డుదారులు అందరికి సొసైటీ ద్వారా పంట రుణాలు ఇప్పించాలని, అలాగే వ్యక్తిగా రుణాలు అర్హత లేని సమక్షంలో జెఎల్‌జి ఏర్పరచి వాటి ద్వారా కౌలు రైతులకు రుణాలు ఇప్పించాలని సొసైటీ సిఇఒలను కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహాశీల్దార్

జీవన భృతి అందజేయాలి

సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

భవన నిర్మాణ కార్మికులందరికి జీవన భృతి అందేలా చర్యలుచేపట్టాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక గోళ్ళ వీధిలో ఏరియా మేషన్ అండ్ కార్పెంటర్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం సోమవారం గంజా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి దుర్గా ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ రంగంపై ఆధారపడిన 25 లక్షల కార్మిక కుటుంబాలకు ప్రతినెలా రూ.10 వేల జీవన భృతి చెల్లించాలని డిమాండ్‌చేశారు. కార్యదర్శి కముజు సత్తిబాబు మాట్లాడుతూ ఉచిత ఇసుకను అందుబాటులోకి తెస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలని, కానీ కార్మికులకు ఉపాధే లేకుండా పోయిందని వాపోయారు. కార్మికులకు ఉపాధి లేక కుటుంబ పోషణ భారంగా మారిందని అవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ జరక్క, అప్పులు పుట్టక ఎంతో మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రతి కుటుంబానికి కనీసం రూ.10 వేలు జీవన భృతి అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కానీ ఇప్పటికీ పునరుద్ధరించకపోవడం అన్యాయం అన్నారు. తక్షణమే సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, లేని పక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి వలీబాబా, పేరూరి రామకష్ణ మట్టపర్తి నాగేశ్వరరావు, శీలం బొబ్బిలి, శీలం వెంకటేశ్వరరావు, మట్టపర్తి బాలాజీ పలువురు కార్మికులు పాల్గొన్నారు.


భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో సిఐటియు నాయకులు

దేవాంగ సంక్షేమ సంఘ కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

కోనసీమ దేవాంగ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం సోమవారం బండారులంక ఉమారామలింగ చౌడేశ్వరి దేవస్థాన కళ్యాణ మండపం లో అధ్యక్షుడు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి కోనసీమ లోని వివిధ దేవాంగ గ్రామ సంఘ ప్రముఖులు హాజరయ్యారు. భవిష్యత్తు లో పాఠశాల, ఇంజినీరింగ్ కోనసీమ దేవాంగ ఉత్తమ విధ్యార్ధులకు ఇవ్వబోయే స్కాలర్షిప్స్, కోనసీమ దేవాంగ సంక్షేమ సంఘ 50 వ వార్షికోత్సవం, నిర్వాహణ బాధ్యతలు తదితర అంశాలు చర్చించారు. సమావేశంలో కార్యదర్శి పుత్సల వరదరాజు, చింతా వీరభద్రేశ్వర రావు, దైవపు నందయ్య, పిచ్చిక శ్యామ్, బళ్ల వెంకటేశ్వర రావు, కాశిన గౌరీ మల్లిఖార్జునుడు, యెక్కల మెహర్, కార్టూనిస్ట్ మాడా రాము తదితరులు పాల్గొన్నారు.

ఈదరాడలో ఫీవర్ సర్వే

ప్రజాశక్తి-మామిడికుదురు

ఈదరాడ లో లూటుకుర్రు పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ రమ్య శైలజ, స్పందనల ఆధ్వర్యం లో సోమవారం ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు అందులో భాగంగా దోమలు ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా గురించి మరియు ఫ్రైడే -డ్రై డే గురించి, దోమలు కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్త లు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. భారీ వర్షాలు కురుస్తుండటం తో తాగే నీరు కలుషితం అవుతోందన్నారు. కాచి చల్లర్చిన నీటిని మాత్రమే తాగాలని, వేడి వేడి ఆహార పదార్దాలు మాత్రమే తినాలి అని, బయట ఆహార పదార్థాలు తినవద్దని ప్రజ లకు వివరిం చారు. ఈ సర్వే నందు హెల్త్ అసిస్టెంట్ కె.ఉ మా మహేశ్వరరావు, ఎంఎల్ హెచ్‌పి కె.లా వణ్య, ఎఎన్‌ఎం పి. స్వాంతకు మారి. ఆశా కార్యకర్తలు, ఎంటి.గంగా భవాని, ఎల్.కమలావతితదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పవన్ పుట్టినరోజు వేడుకలు


రామచంద్రపురంలో కేక్ కట్ చేస్తున్న మంత్రి సుభాష్


గొల్లవిల్లిలో అంగన్ వాడీ కేంద్రంలో కుర్చీలు అందజేస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు


మండపేటలో కేకు కట్ చేస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల, జనసేన ఇన్ఛార్జ్ లీలా కృష్ణ


పెదపట్నంలంకలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి

ప్రజాశక్తి-యంత్రాంగం

డిప్యూటీ సిఎం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను సోమ వారం కూటిమి నాయకులు ఘనంగా నిర్వహించారు.

రామచంద్రపురం : పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి సుభా హాజరయ్యారు. పలుసేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా పలు చోట్ల జరిగిన పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. **మామిడికుదురు:** సంక్షేమ పాలన అందించేందుకు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. పెదపట్నంలంకలో జనసేన నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎంఎల్ఎ గిడ్డి ప్రారంభించారు. పాశర్లపూడి లంకలో జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో సర్పంచ్ తెలగారెడ్డి సూర్యప్రకాశరావు పేదలకు దుప్పట్లు అందించారు లూటుకుర్రులో సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు ఆధ్వర్యంలో జనసేన నాయకులు విళ్ల సుబ్బారావు తదితరులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో కూటమి నేతలు శిరిగినీడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కుమార్, జాలెం శ్రీనివాసరాజా, తుండూరి బుజ్జి, పెదపట్నం సర్పంచ్ గుబ్బల దుర్గ, మొల్లేటి శ్రీనివాస్, బోనం బాబు, తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు :** పవన్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా చొప్పెల్ల జాతీయ రహదారి పక్కన రంగా విగ్రహ చెంతన టిడిపి మండల అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి విరివిగా ఫల వక్షాలకు చెందిన మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. పవన్ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు హాజరై వివిధ చోట్ల కేక్ కట్ చేశారు. జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మండల గ్రామాల్లో పవన్ పుట్టిన రోజు వేడుకలను కూటమి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండపేటలో చిట్టూరి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, మండపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ వేగుళ్ళ లీలాకష్ణ ముఖ్య అతిథులుగాపాల్గొన్నారు. **కాట్రేనికోన:** పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కటింగ్ ,మొక్కలు పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాయకులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** పవన్ పుట్టినరోజు వేడుకలు వెలువలపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక టిటిఆర్ కళ్యాణ్ మండపం నందు పవన్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఎంఎల్ఎ సుబ్బరాజు, గోదసి పుండరీష్, తదితరులుపాల్గొన్నారు. **రావులపాలెం:** కొత్త కాలనీలో కొత్తపేట ఎంఎల్ఎ ండారు సత్యానందరావు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుల్లో పాల్గొని కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. **కొత్తపేట :** మండలం వాడపాలెం బిల్లకూరు, పలివెల, దేగల వారి పాలెం లో పవన్ పుట్టిన రోజు వేడుకల్లో ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** పలు గ్రామాల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పవన్ పుట్టినరోజు వేడుకల్లో ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. **అమలాపురం:** పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అమలాపురం జనసేన నాయకులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు ఆధ్వర్యంలో అమలాపురం ఏరియా హాస్పిటల్ లో డొక్కా సీతమ్మ అన్నదాన శిబిరం ప్రారంభించారు. టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. **అంబాజీపేట:** పవన్ పుట్టినరోజు సందర్భంగా కూటమి శ్రేణులు ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలను ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. అంబాజీపేటలో ఎంఎల్ఎ గిడ్డి సమక్షంలో పి.గన్నవరం సిఐ ప్రశాంత్ కుమార్ రక్తదానం చేశారు. పి.గన్నవరం ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నగర పంచాయతీలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల


రావులపాలెం కొత్తకాలనీలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కొత్తపేట ఎంఎల్ఎ బండారు


డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి- రాజోలు

రాజోలు పిహెచ్‌సిలో రూ.65 లక్షలతో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు వంద మంది కిడ్నీ బాధితులు ఉన్నారని వారు ఎన్నో ప్రయాసలు పడి దూర ప్రాంతాలకు వెళ్ళి చికిత్స తీసుకుంటున్నారని,వాళ్లకు ఇచ్చే రూ.పది వేల పింఛను ఏవిధంగా సరిపోవడం లేదన్నారు. ఇప్పుడు ఈ కేంద్రం ఏర్పాటు చేయడం వారికి వరమేనన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన 5 పడకలు సరిపోని పక్షంలో మరికొన్ని పెంచేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కేంద్రంలో మూత్రపిండ వ్యాధిగ్రస్థులకు డయాలిసిస్ సేవలను రోగులు వినియోగించుకోవలన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం నాగార్జున కనస్ట్రక్షన్ కంపెని ముందుకు వచ్చిందన్నారు. త్వరలో దీనికొసం కార్యచరణ రూపొంది స్తామ న్నారు. కార్యక్రమంలో రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, మాజీ ఎంఎల్ఎ వేమా, ఎంపిపి కేతా శ్రీనువాస్, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ, పెదకాపు, గుబ్బల శ్రీను, చాగంటి స్వామి, మోకా పార్వతి, పామర్తి రమణ, బందెల పద్మ,అడబల విజయ్,కుంపట్ల చిన్నారి,ఏడిద నానాజీ పలువురు పాల్గొన్నారు.


ప్రారంభిస్తున్న రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

కార్టూ'నిజం'



మాజీ సిఎం వైఎస్ఆర్‌కు ఘన నివాళి


అంబాజీపేట బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నేతల నివాళి

ప్రజాశక్తి- యంత్రాంగం

స్వర్గీయ మాజీ సిఎం డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి సంధ్భంగా వైసిపి శ్రేణులు ఆయన విగ్రహాలకు సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అంబాజీపేట : మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైసిపి మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు సమాఖ్య అధ్యక్షులు ముత్తా బత్తుల ప్రశాంత్, కొర్లపాటి కోటబాబు, దొమ్మేటి సత్యమోహన్, మైలే ఆనందరావు, సుధాబత్తుల రాము, ఎం.ఎం.శెట్టి, కాంగ్రేగుల గోపి తదితరులు పాల్గొన్నారు.**అమలాపురం:** స్థానిక హై స్కూల్ సెంటర్లో వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ తదితరలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. **కపిలేశ్వరపురం:** పలు గ్రామాల్లో వైఎస్ఆర్ వర్ధంతిని నిర్వహించారు. వైసిపి శ్రేణులు వైఎస్ఆర్ విగ్రహాలకు, ఆయన చిత్రపటాలకు, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. టేకిలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలోఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, అంగర గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు తదితరులు వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. **కాట్రేనికోన:** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ వైసిపి నాయకులు వైఎస్ఆర్ గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ నల్ల నరసింహమూర్తి, సర్పంచ్ మల్లాడి ఏడుకొండలు, ఎంపిటిసి మోక చంద్ర నగరత్నం, తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:**. వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి ఆధ్వర్యంలో ఉప్పలగుప్తం బాలయోగి పార్కులో వైఎస్ఆర్ విగ్రహానికి జెడ్‌పిటిసి సభ్యుడు సంపద రావు సర్పంచ్ లు కడిమి చిన్నవరాజు, జిన్నూరి వెంకటేశ్వరరావు, పెయ్యల రాజ్ కుమార్, యర్రంశెట్టి రామచంద్రరావు, జొన్నాడ శ్రీదుర్గ, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **మామిడికుదురు:** నగరంలో వైఎస్ఆర్ విగ్రహానికి పి.గన్నవరం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, మరో మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపిపి కుసుమ వనజ కుమారి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణలో కోలా బాబ్జీ అద్వర్యం లో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమం జరిగి ంది. వైసిపి రాష్ట్ర కార్యదర్శి పితాని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట :** స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు. పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గొల్లపల్లి డేవిడ్ రాజ్ మార్గనగంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** పట్టణం లో గల వైసిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ తదితరులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలకు ప్రయోజనాన్ని చేకూర్చయన్నారు. ఎంపిపి అంబటి భవాని మాట్లాడుతూ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వైయస్ రాజశేఖర రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాధం శెట్టి శ్రీదేవి, జెడ్‌పిటిసి సభ్యుడు మెర్నీడి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు పెట్ట శ్రీనివాస్, వాసంశెట్టి శ్యామ్, అన్నాయి పేట సర్పంచ్ పెమిరెడ్డి దొరబాబు, కోటిపల్లి అబ్బు ,పేచ్చెట్టి భీమశంకరం, అంబటి నెహ్రూ, శాఖ బాబీ, తదితరులు పాల్గొన్నారు. కె .గంగవరం మండలంలో జరిగిన వైఎస్ఆర్ వర్ధంతి లో ఎంపిపి పంపన నాగమణి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


నగరంలో వైఎస్ఆర్ కి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎంఎల్ఎ కొండేటి


రామచంద్రపురంలో జరిగిన వైఎస్ఆర్ వర్ధంతిలో పాల్గొన్న వైసిపి నాయకులు

నేరాలు ఘోరాలు

అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని అమ్మణమ్మ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న నేదూరి చల్లారావు(40) స్థానిక దురా ప్రసాద్ పాఠశాల సమీపంలో పొదల్లో అనుమనాస్పద స్థితిలో మృతి చెందాడు. స్థానికుల ఇచ్చిన సమాచారంతో ఎస్‌ఐ మూర్తి సిబ్బందితో సంఘటనా ప్రాంతానికి చేరుకుని పంచానామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ మూర్తి తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతిపాడు శివారు ధర్మవరం జాతియ రహదారిపై సోమవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. తీవ్ర గాయాలతో ఉన్న వ్యక్తిని అంబులెన్స్ లో ప్రత్తిపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించాడని సిఐ సూరిఅప్పారావు తెలిపారు. సుమారు 45 నుంచి 50 సంవత్సరాలు మధ్య వయసు కలిగిన మృతుని వంటిపై నీలం గళ్ళ లుంగీ, తెలుపు బూడిద రంగు గీత షర్టు ధరించి ఉన్నాడన్నారు. ఆచూకీ తెలిసినవారు 9440796530, 9440796570, 08868 246733 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

చోరీ కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-చాగల్లు

బంగారం చోరీ కేసులో సోమవారం చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ ప్రాంతంలో కొవ్వూరు సిఐ పి.విజయబాబు ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి బంగారం రికవరీచేసి నిడదవోలు కోర్టుకు హాజరు పరచగా మేజిస్ట్రేట్ వారికి 14 రోజులు రిమాండ్ విధించినట్టు ఎస్‌ఐ కె.నరేంద్ర తెలిపారు. గత నెల 28న పసివేదల నుంచి నెలటూరు వైపు ఉదయం ఒక మహిళ వాకింగ్ చేస్తుండగా వీరు ఆమె మెడలో ఉన్న బంగారం గొలుసు దొంగిలించుకు పోయిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - రావులపాలెం

మండల కేంద్రం కొత్త కాలనీ లో పేకాడుతున్న అయిదుగురు యువకులను అరెస్టు చేసినట్లు సిఐ జేమ్స్ రత్న ప్రసాద్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. కొత్తకాలనీ ప్రభుత్వ పాఠశాల సమీపంలో పేకాఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు అయిదుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.700 నగదును స్వాధీనం చేసుకొని అరెస్టు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఇంటి సరిహద్దు విషయంలో ఒక మహిళతో గొడవపడి కొట్టి గాయపరిచిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలంలోని బొబ్బర్లంక గ్రామానికి చెందిన జల్లి నాగమణి కి వివాహం అయ్యింది. ముగ్గురు అమ్మాయిలు సంతానం. భర్త అనారోగ్య కారణంగా ఇంటి వద్ద ఉంటున్నాడు. వీరి ఇంటి పక్కనే ఉంటున్న జల్లి సత్యనారాయణ, జల్లి చంద్రశేఖర్ జల్లిమంగాదేవి, జల్లి రమేష్ లు ఇంటి సరిహద్దు వివాదం కారణంగా తరచూ గొడవ పడుతున్నారు ఈ నేపథ్యంలో సోమవారం నాగమణితో గొడవపడి దుర్భాషలాడి కొట్టి గాయపరిచారు. ఆమెకు గాయాలవడంతో కొత్తపేట ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతోంది. ఆసుపత్రి నుండి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎస్.శ్రీనివాసు తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఒక వ్యక్తి అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని మెర్లపాలెం గ్రామానికి చెందిన ముత్యాల సుబ్బలక్ష్మికి అదే గ్రామానికి చెందిన శ్రీనుతో వివాహం అయ్యింది. వీరికి ఒక కుమార్తె సుబ్బలక్ష్మి భర్త శ్రీను(31) కూలి పని చేసుకుంటూ భార్యా బిడ్డలను పోషించు కుంటున్నాడు. ఈ నేపథ్యంలో గత నెల 19న ఉదయం కూలి పనికి వెళ్లిన భర్త శ్రీను సాయంత్రం అయినప్పటికీ ఇంటికి తిరిగి రాలేదు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు బంధువులు ఇంటి వద్ద వెతికినప్పటికీ అతని ఆచూకీ లభ్యం కాకపోవడంతో సోమవారం శ్రీను భార్య సుబ్బలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

ఐదు లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అదుపులో తీసుకున్న సంఘటన మండలంలోని ఉచ్చిలి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసు వివరాలు ప్రకారం నాటు సారా విక్రయించడానికి తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌ఐ ఎస్.శ్రీనివాస్ కి తన సిబ్బందితో ఉచ్చిలి గ్రామం సెంటర్ లో సోమవారం సాయంత్రం ఒక వ్యక్తిని అదుపులో తీసుకుని అతని వద్ద నుండి 5 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకున్నాడు. నిందితుడిపై కేసు నమోదు చేసి కొత్తపేట కోర్టుకు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని బలరామపురంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పైల సీత, ఎంపిటిసి సభ్యులు సోమరౌతు రవి, ఎస్ఎంసి ఛైర్మన్ అర్జున్‌రావు మొక్కలు నాటారు. క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పైల నాయుడు, సాంబమూర్తి, మాజీ సర్పంచ్ పైడ్రాజు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

కీర్తిశేషులు వైఎస్.రాజశేఖర్ రెడ్డికి సమాచార శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక నల్లచెరువు సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కందవల్లి రామకృష్ణ, ఎస్పి రాజశేఖరన్, సిఐ షణ్ముగం, ట్రాఫిక్ ఎస్ఐ నూకరాజు, భగవాన్, కెఎల్‌వి.ప్రసాద్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ ఉంటేనే వైద్యం అందిస్తారా?

ప్రజాశక్తి - సామర్లకోట

ఆసుపత్రికి వచ్చిన రోగుల వద్ద సెల్‌ఫోన్ ఉంటేనే వైద్యం అందిస్తారా? అని కౌన్సిలర్ నేతల హరిబాబు వైద్య సిబ్బందిని నిలదీశారు. ఒపి చీటీల కోసం రోగులు ఇబ్బంది పడుతున్నట్లు వచ్చిన సమాచారంతో కౌన్సిలర్ నేతల హరిబాబుతోపాటు, వైసిపి నాయకులు గంగిరెడ్డి కృష్ణమూర్తి, పాలిక చంటిబాబు సోమవారం సిహెచ్‌సికి చేరుకున్నారు. దీనిపై రోగుల ఇబ్బందులను వైద్య సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. రోగాలతో ఆసుపత్రికి వచ్చే వారిని ఆన్‌లైన్ పేరుతో గంటల తరబడి లైన్లలో ఉంచడాన్ని ఆయన తప్పుబట్టారు. సెల్‌ఫోన్ ఉంటేనే ఒపి చీటీ రాస్తామని సిబ్బంది చెప్పడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సెల్‌ఫోన్ లేని రోగుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిబ్బందికి, కౌన్సిలర్‌కు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీనిపై వైద్యాధికారి డాక్టర్ పి.అమల వివరణ ఇచ్చినా ఈ పద్ధతిని పక్కన పెట్టి పాత పద్ధతిలోనే చీటీలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై వైద్యాధికారి మాట్లాడుతూ సెల్‌ఫోన్ లేకపోతే వైద్య సేవలకు నిరాకరిస్తున్నామనడంలో వాస్తవం లేదన్నారు. అభా ఐడి జెనరేట్ ద్వారా రోగుల ఓపి నమోదు జరుగుతుందని, అన్ని ఆసుపత్రిల్లోనూ ఈ పద్ధతి కొనసాగుతుందన్నారు. ఈ రిజిస్ట్రేషన్ చేసే క్రమంలో కొంత సమయం పడుతుండటం వల్ల ఇబ్బందులు ఉన్నాయన్నారు. అంతేతప్ప సెల్‌ఫోన్ లేకపోతే వైద్యం చేయమనే రీతిలో ప్రచారం చేయడం సరికాదన్నారు.

ముంపు ప్రాంతాల్లో ఎంఎల్‌ఎ దివ్య పర్యటన



పడవపై వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎంఎల్‌ఎ దివ్య

ప్రజాశక్తి - కోటనందూరు

నాలుగు రోజుల నుంచి విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల తాండవ, పంపా రిజర్వాయర్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి వర్షపు నీరు వచ్చి చేరడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయంగా మారాయి. పంపా, తాండవ రిజర్వాయర్ల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో తుని, తొండంగి, మండలాల్లో పలు ప్రాంతాలు ముంపు భారిన పడ్డాయి. తాండవ రిజర్వాయర్‌ను ఆనుకుని ఉన్న రెల్లి కాలనీ వరదనీటితో మునిగిపోయింది. తొండంగి మండలంలో జిల్లేడుపాడు, పెనుమళ్ళపురం, ఆవలధారపాడు గ్రామాల్లో పలు గృహాలతోపాటు, వరి పంట పొలాలు మునిగిపోయాయి. దీంతో సోమవారం ఎంఎల్‌ఎ యనమల దివ్య ఆయా ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులను ఓదార్చారు. వరి పొలాలను పరిశీలించారు. వరద బాధితులకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆమె ఆదేశించారు. మునిగిపోయిన వరి పంటల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యనమల రాజేష్, మోత్కూరు వెంకటేష్, చింతమనేని అబ్బాయి, ఇనిగంటి సత్యనారాయణ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ వనమాడి

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలు

ప్రజాశక్తి - కాకినాడ

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే సురక్షితమని ఎంఎల్‌ఎ వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో విబివిఆర్ ఛారిటబుల్ ఫౌండేషన్, ఎపి స్టేట్ శాస్త్ర సాంకేతిక మండలి రూపొందించిన గోడపత్రిక ను ఆయన ఆవిష్కరించారు. మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే సురక్షితమని అన్నారు. ప్లాస్టరాఫ్ పారిస్‌తోను, రసాయనిక రంగులద్ది తయారుచేసిన ప్రతిమలైతే నీటికాలుష్యానికి కారణం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఎంఎస్ఎన్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ జి.సాయినందకుమార్, కో-ఆప్షన్ మెంబర్ పి.లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

సిసి రోడ్లను నాణ్యతతో నిర్మించాలి



సిసి రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎంఎల్‌సి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లను నాణ్యతతో నిర్మించాలని ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, ఎంఎల్‌సి పి.హరిప్రసాద్ ఆదేశించారు. సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉప్పాడ ప్రధాన రోడ్డు నుంచి ఎస్‌సి పేటకు వెళ్లే మార్గంలో చేపట్టే రూ.36 లక్షలతో నిర్మించే సిసి రోడ్డుకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పూర్తి నాణ్యతతో నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చేపట్టిన నిర్మాణాలను సంబంధిత శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే వాకతిప్ప, ఉప్పాడ, మూలపేట, కొత్త మూలపేట గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం జనసేన ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, మురాలశెట్టి సునీల్, సానా నాగు, ధనబాబు, బుజ్జి, ఉమ్మడి జాను, ఎంపిడిఒ నారాయణరావు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఆదిత్య విద్యార్థులు



మొక్కలను పంపిణీ చేస్తున్న ఆదిత్య ప్రతినిధులు

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సూరంపాలెం గ్రామంలో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి వృక్షాలుగా పెంచేలా గ్రామస్తులకు అవగాహన కలిగించాలని అన్నారు. వైస్ ఛాన్సలర్. డాక్టర్ ఎంబి.శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను ప్రతి విద్యార్థి బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటాలన్నారు. డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ డోలా సంజయ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సంఘ సేవను అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ వి.సత్యనారాయణ, డాక్టర్ బిహెచ్‌వి.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పిఒలు బి.రాంబాబు, ఐవి.ఆంజనేయులు పాల్గొన్నారు.

ఉత్సవ మండపాలకు అనుమతి తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ సీతారామారావు

ప్రజాశక్తి - పెద్దాపురం

డివిజన్ పరిధిలో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటుచేసే గణపతి నవరాత్రి ఉత్సవ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అని ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులతో గణపతి మండపాల ఏర్పాటుపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలలో ఏర్పాటు చేసే అన్ని కార్యక్రమాలు ముందుగా అధికారులకు తెలియజే యాలన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక తహశీల్దార్ వెంకటలక్ష్మి, సిఐ టి.క్రాంతికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హుస్సేన్‌పురం అభివృద్ధికి కృషి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - సామర్లకోట

హుస్సేన్‌పురం గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం హుస్సేన్‌పురం గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హుస్సేన్‌పురం గ్రామంలో రూ.30 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే పెద్దాపురం నియోజక వర్గానికి రూ.20 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామంలో రానున్న రోజుల్లో రెండు దేవాలయాల అభివృద్ధి, ఒక ప్రధాన రహదారి నిర్మాణం, ఎస్‌సి పేటలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, షెల్టర్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.

125 ఎకరాల్లో నీట మునిగిన పంట

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని 125 ఎకరాల వరి పంట నీట మునిగింది. మండలంలోని తిరుమలి, ఎర్రవరం గ్రామాల్లో నీట మునిగిన వరి పంటను మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి సోమవారం సందర్శించి రైతులకు తగు సూచనలు చేశారు. వరి పంట ప్రస్తుతం నాట్లు వేసి 20-40 రోజులు అయినందున వీలైనంత తొందరలో నీరు బయటికి పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాలుగు రోజులు పైబడి నీరు నిల్వవుంటే నష్ట తీవ్రత అధికమయ్యే ప్రమాదం ఉందన్నారు. పంట పిలకలు కట్టే దశలో ఉంటే నీరు తీసిన వెంటనే ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల మ్యూ రేట్ ఆఫ్ పటాస్ వేయాలన్నారు. ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్ల నివారణకు లీటర్ నీటికి 2 గ్రాముల కార్బెండిజం, మాంకోజెబ్ కలిపి పిచికారీ చేయాలన్నారు. అవకాశముంటే డ్రోన్ ద్వారా పిచికారి చేస్తే ప్రయోజనం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ పర్యటనలో బస మహాలక్ష్మి, మైరాల కనకారావు, రైతులు చిలకమర్తి సుబ్రమణ్యం, తోట లోవబాబు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోల్‌కత్తా వైద్యురాలిపై జరిగిన ఘాతుకంపై మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో తాళ్లరేవు సంతపేట సెంటర్ నుంచి చెరువుగట్టు సెంటర్ వరకూ ర్యాలీ జరిగింది. చెరువుగట్టు సెంటర్లో కొవ్వొత్తులు వెలిగించి వైద్యురాలి ఘటన పట్ల శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్‌సాగర్, దడాల సాల్మన్ రాజు, బీర జార్జిముల్లర్, పంపన ప్రసాద్, ప్రజా ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు పాల్గొన్నారు.

గుడివాడలో ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

విష జ్వరాల నేపథ్యంలో సోమవారం మండలానికి చెందిన గుడివాడలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి జ్వర పీడితులను గుర్తించి వారిని వైద్య శిబిరానికి తరలించి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజీవ్ జోయల్, ఎఎన్ఎం వెంకటలక్ష్మి, ఆశా వర్కర్లు విజయ, శాంతకుమారి, చక్రవేణి, టిడిపి నాయకులు గోపాలకృష్ణ, సిహెచ్ సత్యనారాయణ, బుజ్జి పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎంఎల్‌ఎ పర్యటన



వరద ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ సత్యప్రభ

ప్రజాశక్తి - శంఖవరం

గత మూడు రోజులుగా కురిసిన వర్షాలతో ముంపునకు గురియైన ప్రాంతాలను ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ సోమవారం పర్యటించారు. మండలంలోని కత్తిపూడి, గాబు వారి చెరువు ప్రాంతాలను ఆమె పరిశీలించారు. నిల్వ ఉన్న నీటిని దిగువకు పారేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

సత్యదేవుని హుండీ ఆదాయం రూ.1.64 కోట్లు

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం హుండీల లెక్కింపు ద్వారా రూ.1,64,18,601 ఆదాయం వచ్చిందని దేవస్థానం అకౌంట్స్ విభాగం అధికారి అనకాపల్లి ప్రసాద్ తెలిపారు. సోమవారం రత్నగిరిపై నిత్య కల్యాణ మండపంలో ఇఒ కె.రామచంద్రమోహన్, ఛైర్మన్ ఐవి.రోహిత్‌ల సమక్షంలో అధికారులు వివిధ హుండీల కానుకలను లెక్కించారు. ఈ లెక్కింపులో నగదుతోపాటు, 44 గ్రాముల బంగారం, 880 గ్రాములు వెండి, వివిధ దేశాలకు చెందిన కరెన్సీ లభించినట్లు ఆయన తెలిపారు.



తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విజయవాడ వరద బాధితులకు సహాయం

వరద బాధితులకు 'తిరుమల' సాయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విజయవాడ నగరమంతటా మునిగిపోవడంతో వరద బాధితులకు 4000 బిర్యానీ ప్యాకెట్లు, పెరుగు అన్నం, వాటర్ ప్యాకెట్లు పంపిస్తున్నట్టు తిరుమల విద్యాసంస్థల డైరెక్టర్ నున్న సరోజినీ దేవి తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ ఆకలితో ఉండకూడదని తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రేపు మరో 10000 మందికి ఆహార పొట్లాలను సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపల్ యు.శ్రీహరి పాల్గొన్నారు.

గెయిల్ ఆధ్వర్యంలో...

రాజమండ్రి గెయిల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలలో 40 వేల బిస్కెట్ ప్యాకెట్లను జిల్లా అధికారుల ద్వారా పంపిణీ చేసేందుకు గెయిల్ ఇండియా లిమిటెడ్ అధికారులు సిద్ధం చేసినట్లు తెలిపారు.

చవితి ఉత్సవ జాగ్రత్తలపై అవగాహన



దరఖాస్తులు అందజేస్తున్న తహశీల్దార్ శ్రీనివాస్

ప్రజాశక్తి - సీతానగరం

వినాయ చవితి ఉత్సవ జాగ్రత్తలపై ఉత్సవ కమిటీలతో ఎస్ఐ రామ్ కుమార్ సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. తహశీల్దారు శ్రీనివాస్ మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటు చేయాలను కుంటున్నవారికి రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో విధానం అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపరాఉ. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి ప్రజలకు అన్ని రకాల అనుమతులు మంజూరును సులభతరం చేసిందని తెలిపారు.

ఎంపిటిసి సభ్యునికి మాతృవియోగం

ప్రజాశక్తి-మామిడికుదురు

వైసిపి నాయకుడు మాజీ ఎంపిటిసి సభ్యుడు యాండ్ర వీరబాబు మాతృమూర్తి సూర్యకాంతం(60) సోమవారం మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు ఆమె మృతికి మాజీ ఎంఎల్‌ఎ పాముల రాజేశ్వరి దేవి, ఎంపిపి కుసుమ వనజ కుమారి, జెడ్‌పిటిసి సభ్యుడు కశిరెడ్డి అంజిబాబు, జక్కంపూడి వాసు, తులా గోపాలకృష్ణ, కాంగ్రేగుల బాబి తదితరులు సంతాపం తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

గ్రామాల్లో వన మహోత్సవం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని గ్రామాలలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఆత్రేయపురం గ్రామ సర్పంచ్ జి.సుధ ఆధ్వర్యంలో ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ రాజేశ్వరరావు, వన మహోత్సవ కార్యక్రమములో పాల్గొని స్వదేశీ మొక్కలు నేరేడు, చింత, మారేడు మొదలగు రకాలైన మొక్కలు నాటారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రకృతిని, చెట్లను చూసి జీవితాన్ని మలుచుకోవాలని తెలిపారు. ఓ చిన్న విత్తనం నెమ్మదిగా ఎదుగుతూ మహా వక్షం అవుతుందన్నారు. విత్తనం కాంతి వైపు ప్రగతి వైపే పయనిస్తుందని వక్ష జాతుల ఎంపిక చాలా కీలకమని ఎంపిడిఒ తెలియజేశారు.

పంచాయతీ కార్మికురాలు వీరరాఘవకు సన్మానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని హసన్‌బాద గ్రామంలో 25 సంవత్సరములుగా మంచినీటి ట్యాంకు నిర్వహిస్తు గ్రామానికి విశేష సేవలందిస్తున్న గాడా వీరరాఘవను ఘనంగా సన్మానించారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని ఆమెను సోమవారం సత్కరించారు. అదేవిధంగా ఆమెకు నిత్యావసర వస్తువులు, నగదు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డిప్యూటీ సిఎంగా, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ కల్యాన్ పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి విశేష కషి చేస్తున్నారని అన్నారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, టిడిపి, జనసేన,ర బిజెపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

200 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి-కొత్తపేట

మండల పరిధిలోని బిల్లాకుర్రుశివారు దేగలవారిపాలెం లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని కొత్తపేట యునైటెడ్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించి సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తారు ముందుగా కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు పుట్టినరోజు కేక్ కట్ చేసి మెడికల్ క్యాంపు ప్రారంభించారు. కార్యక్రమంలో బిల్లకూరు శివారు గ్రామాల జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు